# అడల్ట్స్ ఓన్లీ కథ



# నియమాలు తప్పితే...

''ప్రజ్ఞా! ఒకసారిలా వస్తావా!'' పిలిచాడు వేణు.

''ఆ...వస్తున్నానండీ..ఒక్క నిముషం ఆగండి'' అంటూ పిల్లలకు గబగబా పౌడర్ రాసేసి బాబుకు, పాపకు డ్రెస్సులు వేయమని పనమ్మాయికి పురమాయించి బైటకు వచ్చేలోగానే మళ్ళీ భర్త కేకవినిపించింది

''ప్రజ్ఞా! వస్తున్నావా లేదా? నాకు లేటైపోతోంది'' అంటూ.

''ఇదిగో వచ్చేసాను'' చేతుల కంటిన పౌడర్ తుడుచుకుంటూ పరుగున వచ్చింది భర్త గదిలోకి.

''ఏమిటండీ! ఏమిటా కంగారు? అటు పిల్లలు, ఇటు మీరు ఊపిరాడనివ్వరు. నాకెన్ని చేతులున్నాయని? ఇంతకీ ఎందుకు పిలిచారో చెప్పనేలేదు'' అంది.

''ఏదీ..నన్ను చెప్పనిస్తేగా! నీ సొద నీదేనాయె. సాయంత్రం త్వరగా వచ్చేస్తాను. పిక్చర్‌కి వెళదాం తయారై ఉండు'' అన్నాడు.

''పిక్చర్‌కా! నాకూ చూడాలనే ఉంది. కానీ పిల్లలు చూడనిస్తారా? మొన్నటిలాగే మధ్యలోనే రావాల్సి ఉంటుందేమో! ఎలాగండీ!'' అంది దిగాలుగా మొహం పెట్టి.

''పిల్లలను తీసుకెళ్ళొద్దు. వాళ్ళని అమ్మకు అప్పజెప్పేసి మనిద్దరం సరదాగా వెళ్ళొద్దాం'' అన్నాడు ఆమె భుజంపై చేతులు వేస్తూ.

భర్తని విడిపించుకుంటూ ''అది కాదండీ! అత్తయ్య ఏమనుకుంటారో! పోనీ ఏదైనా పార్క్‌కి వెళ్ళి కాసేపు గడిపి వద్దాం. బాబు కూడా చక్కగా ఆడుకుంటాడు'' అంది ప్రజ్ఞ.


వేణుకి బుస్సున కోపం తన్నుకొచ్చింది. ''నీ బోడి సలహా నేనడిగానా? సరదాగా ఇద్దరం వెళదామని నేనంటూ ఉంటే..ఎప్పుడూ పిల్లలు పిల్లలు..అంటూ పిల్లల కోడిలా తయారయ్యావు. ఓ ముద్దూ ముచ్చటా లేదు. ఆ పిల్లలతోటే పడి ఏడు'' అంటూ రుస రుసలాడుతూ కోపంగా ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

భర్త మాటలకు ప్రజ్ఞ చాలా బాధపడింది. 'ఏమిటి..ఈయన ధోరణి? అర్థం చేసుకోరు. అత్తయ్య ఏమనుకుంటారో అని కూడా లేదు' అనుకుంటూ పిల్లల గదిలోకి నడిచింది.

''ఏంటమ్మా? అబ్బాయి అంత కోపంగా వెళుతున్నాడు'' అంటూ అత్తగారు అడిగింది.

చెప్పనా! వద్దా! అనుకుంటూనే విషయం చెప్పింది ప్రజ్ఞ.

''దానికోసమేనా ఈ కోపం. పిల్లలను నేను చూసు



ఎస్. ఇందిరా నాగేశ్వరరావు

కుంటాను గానీ.. మీరు సినిమాకు వెళ్ళిరండి'' అంది అత్తగారు.

ప్రజ్ఞకు ఇంకా సంశయంగానే ఉంది. ''బాబు చాలా విసిగిస్తాడు. మీకు శ్రమేమో'' అంది నసుగుతూనే.

''ఏం పర్వాలేదమ్మా! పనిపిల్ల ఉంది కదా! ఇంకా శ్రమేమిటి?'' అని అత్తగారు అన్నాక ప్రజ్ఞ మనసు కుదుటపడింది.

ఆనక శ్రీవారికి ఫోన్ చేసి చెప్పాలి 'అత్తగారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని' అనుకుంది ఆనందంగా.

★ ★ ★

ఆఫీసుకి వచ్చినా వేణూ మూడ్ డిస్టర్బ్‌గానే ఉంది. ప్రజ్ఞ ఇదివరకు ఎంతో సరదాగా నవ్విస్తూ కవ్విస్తూ ఉండేది. అలాంటిది పిల్లలు పుట్టాక వొట్టి జడపదార్థంలా తయారయ్యింది. అన్ని సరదాలకూ బ్రేక్ వేసేసింది. వెంట వెంటనే ఇద్దరు పిల్లలు. ఎంతసేపూ వాళ్ళ ఆలనా పాలనాతోటే సరిపోతోంది ఆవిడగారికి. ఇక నా గురించి పట్టించుకోవడమే మానేసింది. వేణూకి చిరాకు వచ్చేస్తోంది. ఇదేనా! నేననుకున్న జీవితం? ఇలా ఉసూరంటూ బ్రతకడమెలా? ఆలోచిస్తూ తల పట్టుకు కూర్చున్నాడు.

''మే ఐ కమిన్'' అంటూ వచ్చాడు శ్రీను ఉరఫ్ శ్రీనివాస్ రావు. శ్రీను వేణుకి కొలీగ్ మాత్రమే కాదు, ఆప్తమిత్రుడు కూడా.

దిగాలుగా ఉన్న వేణు మొహం చూసి ''ఏంరా! అలా ఉన్నావు? ఎనీ ఫామిలీ ప్రాబ్లమ్స్?'' ఆదుర్దాగా అడిగాడు.

''ఒక విధంగా అలాంటిదే. మా ఆవిడ రోజు రోజుకీ ఓ జడపదార్థంలా తయారవుతోంది. ఎంతసేపూ పిల్లల పైనే ధ్యాస'' కసిగా అన్నాడు వేణు.

''ఓస్.. అదా నీ ప్రాబ్లమ్. పిల్లలు పుట్టాక పెళ్ళాలంతా అంతే నోయ్. మొగుళ్ళని నిర్లక్ష్యం చేసేది వాళ్ళే. పైగా మమ్మల్ని పట్టించుకోవడం లేదనీ, మాపై మోజు తీరిపోయిందన్న నిందలు మనపై వేసేదీ వాళ్ళే. ఈ ఆడోళ్ళంతా అంతే. వాళ్ళు ఏడుస్తూ మనల్ని ఏడిపించుకుంటారు'' అన్నాడు అగ్నికి ఆజ్యం పోస్తూ శ్రీను.

''నా లైఫ్ అంతా వేస్ట్ అయిపోతోంది. నేను కలలు కన్నదొకటి, జరుగుతున్నదొకటి'' అన్నాడు వేణూ నిస్పృహగా.

''ఊరుకోరా నాయనా! ఇప్పుడేం మునిగిపోయిందని నీ బాధ. నీకు సరదాలు సంతోషాలు కావాలి అంతే కదా! మన సుంటే మార్గాలనేకం. సాయంత్రం నీకో అమ్మాయిని పరిచయం చేస్తాను. ఫుల్‌గా ఎంజాయ్ చేద్దువుగానీ'' అన్నాడు.

''వద్దు శ్రీనూ నాకటువంటి అలవాట్లు లేవు. అసలే ఈ రోజుల్లో ఎయిడ్స్'' అంటూ సంకోచంగా ఆగిపోయాడు వేణు.

''ఛ.. ఛ.. అటు వంటిదేమీ ఉండదు. నా గర్ల్ ఫ్రెండ్స్ అటువంటి వారు కారు. అయినా మన జాగ్రత్తలో మనం ఉండటానికి కండోమ్స్ లాంటివి దొరుకుతున్నప్పుడు మనకే ప్రాబ్లమూ రాదు. సరేనా పిచ్చి పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టి పని చూసుకో'' అంటూ తన కాబిన్‌కి వెళ్ళిపోయాడు శ్రీను.

★ ★ ★

లంచ్ అవర్లో భర్తకు ఫోన్ చేసింది ప్రజ్ఞ.

''ఏమిటి?'' అన్నాడు వేణు ముక్తసరిగా.

''భోం చేసారా?''

''ఆ''

''కర్రీస్ ఎలా ఉన్నాయ్''

''బాగానే ఉన్నాయ్.. ఇది అడగడానికా ఫోన్ చేసింది'' కాస్త విసురుగా అడిగాడు.

''ఆహా.. అందుక్కాదండీ! పిక్చర్‌కి వెళదాం అన్నారు కదా త్వరగా వచ్చేయండి. వెళదాం'' అంది కంగారుకంగారుగా.

''పిల్లలతో కుదరదుగానీ వద్దులే'' అన్నాడు వేణు.

''అత్తయ్యగారు పిల్లల్ని చూసుకుంటానన్నారు. మనిద్దరమే వెళ్దాం. వచ్చేటప్పుడు టికెట్స్ తెచ్చేయండి'' అంది.

''ఇప్పుడు నాకు మూడ్ లేదు గానీ.. తర్వాతెప్పుడైనా చూద్దాం'' అని విసుగ్గా ఫోన్ పెట్టేసాడు.

ప్రజ్ఞ అవాక్కయింది. 'రోజు రోజుకీ ఈయనకు కోపం పెరిగిపోతోంది' అని దిగాలు పడింది.

★ ★ ★

ఆఫీసు అవర్స్ ముగిసాక శ్రీను,

## ముగ్ధమోహనం

ఎప్పుడూ అందంగా కన్పించే తారలు ఔట్ డోర్ షూటింగ్‌లంటే కొంచెం బెరుకుగా ఉంటారు. అక్కడి వాతావరణం తమకి ఎలా ఉంటుందో అన్నదే వారి భయానికి కారణం. అయితే అందాలభామ ఐశ్వర్యారాయ్‌కి మాత్రం జైపూర్‌లో షూటింగ్ కొత్త అనుభూతుల్ని మిగిల్చినట్టుంది. ప్రస్తుతం జెపి దత్తా కొత్త చిత్రం ఉమ్‌రావ్ జాన్ షూటింగ్ కోసం జైపూర్ వచ్చిన ఈ భామ జైపూర్ అందాలకి ముగ్ధురాలైపోతోంది. అన్నట్టు ఈ సినిమా తర్వాత ఐస్ ఇంకా అందంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే ఇక్కడి బిందీలంటే ఆమె తెగ ఇష్టపడుతోంది.



వేణూని ఓ థియేటర్‌కు తీసుకు వెళ్ళాడు.

''ఏంట్రా! ఎవరినో పరిచయం చేస్తానని సిని మాకు తీసుకువచ్చావు'' విసుగ్గా అన్నాడు వేణు.

''కంగారుపడకు వాళ్ళూ ఇక్కడికే వస్తారు'' అన్నాడో లేదో ఇద్దరమ్మాయిలు వీళ్ళను వెతుక్కుంటూ అక్కడికి వచ్చారు.

''మీట్ మై ఫ్రెండ్ వేణు'' అని వారికి 'రోజీ, లీల' అంటూ వాళ్ళిద్దరినీ వేణూకి పరిచయం చేసాడు.

వేణూ వాళ్ళను పరిశీలనగా చూసాడు. 'అందంగానూ అతి మోడ్రన్‌గానూ ఉన్నారు. బహుశా కాలేజీ అమ్మాయిలై ఉంటారు' అనుకుంటాడు.

''రోజీ! మా వేణూ చాలా లోన్లీగా ఫీలవుతున్నాడు. వాడి సంగతి కాస్త చూసుకో'' అని చెప్పి, ''వేణూ! మేము వేరే పిక్చర్‌కి వెళతాం. ఎంజాయ్ యువర్ సెల్ఫ్'' అంటూ కన్నుగీటి లీలతో కలిసి వెళ్ళిపోయాడు.

వేణు, రోజీ టికెట్స్ తీసుకుని లోపలికి వెళ్ళి జనం లేని ఓ మూల సీట్స్‌లో కూర్చున్నారు.

రోజీ చాలా ఫాస్ట్‌గా ఉంది. వేణు చెయ్యి తన చేతిలో పట్టుకుని మాటి మాటికీ వేణూ మీద వాలిపోతూ ఆపకుండా ఏవేవో మాట్లాడేస్తోంది.

వేణూకి చాలా ఇబ్బందిగా ఉంది. అస్తమానూ అతనికి ప్రజ్ఞే గుర్తుకొస్తోంది. తప్పు చేస్తున్నానన్న భావన నరనరానా ప్రవహిస్తూ బాధిస్తోంది లోలోపల.

పిక్చర్ స్టార్టయినా ఆమె మాటల ప్రవాహం తగ్గలేదు.

తన తండ్రి ఓ చిరుద్యోగి అని, తన సరదాలు సంతోషాలు బాయ్‌ఫ్రెండ్స్ ఇచ్చే సొమ్ముతో తీర్చుకుంటున్నానని నిర్మొహమాటంగా చెబుతోంది.


'స్త్రీజాతి గౌరవాన్ని మంటగలిపేది నీలాంటివారే' అనుకున్నాడు వేణు చిరాగ్గా.

వేణు మొహంలో కనిపిస్తున్న అసహనాన్ని వేరేగా అర్థం చేసుకుంది రోజీ.

''పిక్చర్ బోర్‌గా ఉంది. రూమ్‌కి పోదాం పదండి'' అని బైటకు దారితీసింది. అయిష్టంగానే ఆమెను అనుసరించాడు వేణు.

దారిలో ఓ మెడికల్ స్టోర్స్ దగ్గర బైక్ ఆపి కండోమ్స్ తీసుకున్నాడు. తన వాగుడు నచ్చట్లేదని గ్రహించి కామోసు మౌనంగా కూర్చుంది రోజీ.

ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రెడ్‌లైట్ వెలుగుతోంది. బండిని ఆపి పక్కకు చూసాడు. ఓ బోర్డ్‌మీద అతని దృష్టి పడింది 'పెళ్ళి అయిన వెంటనే పిల్లలు వద్దనుకున్నప్పుడు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం కావాలనుకున్నప్పుడు నిరోధ్/కండోమ్ వాడండి' అని పెద్ద పెద్ద అక్షరాలతో రాసి ఉంది. అది చూసి వేణూకి నవ్వు వచ్చింది. బాబు పుట్టాక జాగ్రత్త కోసం ప్రజ్ఞ కొన్నాళ్ళు పిల్స్ వాడింది కానీ అవి తనకు పడనందువల్ల వేణూ కండోమ్స్ ఉపయోగించేవాడు. అయినా ప్రెగ్నెన్సీ వచ్చినట్లనిపించి డాక్టర్ని కలిసి చెకప్ చేయించుకుంటే ఆవిడ అవునని కన్‌ఫర్మ్ చేసారు. అప్పుడు ఆవిడ చెప్పిన మాటలు వేణుకీ ఇంకా గుర్తు ఉన్నాయి.




''మిస్టర్ వేణూ...కండోమ్ వాడకం వలన సంతానాన్ని, లైంగిక వ్యాధుల్ని, ఎయిడ్స్‌ను 80 శాతం వరకూ నిరోధించవచ్చు. అంతేకానీ అది నూటికి నూరుపాళ్ళు సురక్షితం కాదు. ఫెయిల్ అయ్యే ఛాన్సెస్ అరుదు గానీ మీ విషయంలో జరిగింది అదే. ఏదో పొరపాటు జరిగి ఉండాలి. మీకో విషయం తెలుసా వేణూ? థాయ్‌లాండ్ దేశంలో ఎయిడ్స్ వ్యాధి చాలావరకూ కంట్రోల్ అవ్వడానికి కారణం..అవగాహనా కార్యక్రమాలతోబాటు కండోమ్‌ల వాడకం కూడా పెరగడమే'' అంటూ డాక్టర్ గీత వివరంగా చెప్పారు. ప్రెగ్నెన్సీ ఉంచుకునేదీ లేనిదీ డిసైడ్ అయి రమ్మన్నారు. దేవుడు ఇచ్చిన వరం అంటూ అమ్మ ఒప్పుకోనందువల్ల అబార్షన్ చేయించుకోవాలన్న ఆలోచన విరమించుకున్నారు. దాంతో బాబుకు ఏడాది నిండుతూ ఉండగానే పాప పుట్టేంది. ఇద్దరూ చిన్నపిల్లలయ్యేసరికి ప్రజ్ఞకు ఊపిరి సలపడం లేదు అనుకుంటూ ఉండగా అతనికి ఓ విషయం స్ఫురణకొచ్చింది.

కండోమ్స్ ఫెయిల్ అయితే ప్రెగ్నెన్సీ వచ్చినట్లే, ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులూ రావడానికి ఛాన్స్ ఉంది కదా అన్న ఆలోచన రాగానే వేణూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు.

## సార్థకత

**మణులున్నా, ఎన్ని మాణ్యాలున్నా వాటిని అనుభవించే మనుషులుండాలి. అలాగే ఎంతటి పేరుప్రఖ్యాతులు, సిరిసంపదలున్నా వాటిని జనం కోసం ఖర్చుచేసినప్పుడే సార్థకత. ఇప్పుడు ఇషాకొప్పీకర్ అలాగే ఆలోచిస్తోంది. జంతువుల సంరక్షణ కోసం పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆన్ ఎనిమల్స్ (పెటా)కి చెందిన వివిధ ప్రచార కార్యక్రమాల్లో ఇషా క్రియాశీలకంగా పాల్గొంటోంది. ఇలాంటివాటికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఎంతో తృప్తి కలుగుతుందంటోంది.**

ఇలాంటి కక్కుర్తి పనుల వల్ల నాకేగాక, నా వల్ల ప్రజ్ఞకు, పిల్లలకు ఈ భయంకరవ్యాధి సంక్రమిస్తే ఆ ఊహే భరించలేకపోయాడు వేణు. అప్పటికప్పుడే ఓ నిర్ణయానికి వచ్చాక అతని మనసు కుదుటపడింది.

'ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటిస్తే ప్రమాదాలుండవు. అలాగే సంసారంలోనూ నియమాలు తప్పితే ప్రమాదమే' అనుకున్నాడు. అతని నిర్ణయానికి ఓకే చెబుతూ గ్రీన్ లైట్ వెలిగింది.

రోజీని ఆమె రూమ్ దగ్గర దింపేసి తిరిగి ప్రయాణమయ్యాడు వేణు.

''అదేమిటీ? లోపలికి రాకుండానే వెళ్తున్నారేమిటి?'' ఆశ్చర్యంగా అడిగింది రోజీ.

''నీక్కావల్సింది ఇదేగా! తీసుకో'' అంటూ కొంత డబ్బు ఆమె చేతిలో పెట్టి బైక్ స్టార్ చేసాడు.

రోజీ విస్మయంగా వేణు వైపే చూస్తూండిపోయింది.

★ ★ ★

సాయంత్రం నుంచి భర్తకోసం ప్రజ్ఞ ఎదురు చూస్తూనే ఉంది. ఫోన్‌లో భర్త మాట్లాడిన తీరు ఆమెను ఒక చోట కుదురుగా ఉండనివ్వడం లేదు.

ఆయన నాకు దూరమైపోతున్నారా? ఇదంతా నా తప్పేనంటున్నారు ఆయన. నిజమేనేమో నేను ఆయనతో ఇదివరకులా గడపలేకపోతున్నందుకే ఆయనకు అంత కోపం వచ్చింది. పిల్లలు చిన్నవాళ్ళయ్యేసరికి ఒకరి తర్వాత ఒకరిని సముదాయించడం కష్టంగానే ఉంది.

అమ్మ అంటూనే ఉంది. 'పాప కాస్త ఎదిగే వరకూ బాబును ఇక్కడ ఉంచేయ్. ఇద్దర్నీ చూసుకోవడం కష్టం' అని. 'పోనీ అలాగైనా చేయాలి' అని నిర్ణయించుకుంది.

బాబు, పాప వాళ్ళ నాన్నమ్మతో ఆడి అలిసి నిద్రపోతున్నారు ఆవిడ దగ్గరే.

ప్రజ్ఞ స్నానం చేసి భర్తకిష్టమైన ఆరంజ్ ఫ్లవర్స్ ఉన్న తెల్లని ఫుల్ వాయిల్ శారీ కట్టుకుంది. తల నిండా మల్లెలు తురుముకుంది. కొన్ని పక్కపై చల్లింది. గదంతా మల్లెల వాసన గుప్పుమంటోంది. కిటికీలోంచి వెన్నెల గదంతా మెల్లగా పరుచుకుంటోంది. ఆ చక్కని వాతావరణం వారి తొలినాటి రాత్రులను గుర్తుచేస్తూ ఆమె మనసును మరింత ఆరాటపెడ్తోంది. భర్త ఎప్పుడు వస్తాడా, అతని కౌగిట్లో ఎప్పుడు వాలిపోదామా అని మనసు ఒకటే తొందరపెడ్తోంది.

వేణూ వచ్చినట్లుగా బైక్ సౌండ్ వినిపించింది. పనమ్మాయి తలుపు తీసినట్లుంది. వేణూ చకచకా మేడపైకి వచ్చాడు.

ప్రజ్ఞ నవ్వుతూ గది ముంగిట ప్రత్యక్షమైంది.

వేణూ విస్మయంగా భార్యవైపు చూసాడు.

అందాల అప్సరస దివి నుంచి భువికి దిగి వచ్చిందా అనిపించింది.

'ఇంత అందాన్ని ఇంట్లో ఉంచుకుని, ఏదో లోటు వచ్చిందని ఎలా అనుకున్నాను? భార్య ఇబ్బందిని అర్థం చేసుకుని ఆమెకు సహకరించడం మాని ఒట్టి ఫూల్‌లా బిహేవ్ చేసాను' అని తనని తాను తిట్టుకున్నాడు. భార్యని దగ్గరకు తీసుకుని ''అయామ్ సారీ'' అన్నాడు గారంగా.

ప్రజ్ఞ మనసు ఆనందంతో పురివిప్పి ఆడింది.

''సారీ నేనే చెప్పాలి. మీరు కాదు. తప్పు నాదే'' అంటూ భర్త కౌగిలిలో ఒదిగిపోయింది. ఆ రాత్రి వారికి మరో తొలిరాత్రి అయింది.

☆

## సమ్‌థింగ్ స్పెషల్

**తాము నటించే చిత్రాల్లో తమ పాత్రల గురించి తారలు తెగ ఆలోచిస్తూ ఉంటారు. ఇప్పుడు షాహీద్ కపూర్ కూడా అలాగే ఆలోచిస్తున్నాడు. అయితే చూసేవారికి మాత్రం ఆ ఆలోచన కరీనా గురించేమో అనిపిస్తుంది. ఇది సహజం కదా. ప్రియదర్శన్ కొత్త చిత్రం కట్టామీటా గురించి తెగ ఆలోచిస్తున్నాడు షాహీద్‌కపూర్. ఈ చిత్రంలో సునీల్‌శెట్టితో కలిసి క్రికెట్ ఆడే సన్నివేశాలు ఆసక్తిగా ఉంటాయంటున్నారు. ఇదిలా ఉంటే ఈ చిత్రంలో షాహీద్‌తో పాటూ కలిసి నటించే హీరోయిన్ కరీనాయే కావడం విశేషం.**

